# ఓ ప్రేమకథ

శ్యామల



నిర్మలంగా ఉన్న ఆకాశంలో అకస్మాత్తుగా మబ్బు క్రమ్ముకు వచ్చి, వాన మొదలయింది. సన్నగా చినుకులు ప్రారంభమవగానే వడకవేగం హెచ్చించింది అపర్ణ ఆటో కొరకు చూస్తూ అంతలోనే వర్షం పెద్దదయి, ఉరుములు, మెరుపులు, గాలులతో తీవ్రరూపం దాల్చింది రోడ్డు మీద జనం అటూ, ఇటూ, పరిగెత్త సాగారు. అపర్ణ దగ్గరలోనున్న ఓ ఇంటి చూరు క్రింద నిలబడింది చేసేదేమీలేక

వర్షపు తీవ్రత హెచ్చసాగింది చూరు క్రింద నిలబడినా తడిసిపోతూనే ఉంది అపర్ణ. చీరకుచ్చెళ్ళు కాస్త పైకి ఎత్తి పట్టుకుంటూ రిస్టువాచీకేసి చూసింది టైము సరిగ్గా ఆరయింది. ఆ రోజే తన పరీక్షలు అయిపోయినాయి. ఫ్రెండ్స్ నలుగురు కలిసి సినిమా ప్రోగ్రాం వేసుకున్నారు ఆరుగంటలకు సినిమా హాలు వద్ద కలుసుకోవాలని, ఆ రాత్రి కబుర్లతో సరదాగా పద్మ అనే అమ్మాయి యింట్లో గడపాలని అనుకున్నారు బస్ దిగి సినిమాహాలు వైపు నడుస్తుంటే మొదలయింది వాన ఏం చేయటం? చిరాకుగ ఆకాశం వైపు చూసింది వర్షం ఇప్పట్లో తగ్గే చిహ్నాలు లేవు!

చల్లనిగాలి తడిసిన చీరకు తగిలి జివ్వుమన్నది ఒళ్ళంతా. పైటకొంగు భుజం మీదుగా తీసి కప్పుకుంటూ మరింత వెనక్కి జరిగింది అప్పుడే సింది ఆ యింటి తలుపు పైనున్న నేమ్ బోర్డు — "కె. ప్రభాకర్, ఎం ఇ. టెక్నికల్ మానేజర్, ఐ డి ఎల్ కెమికల్స్ లిమిటెడ్."

ఈరోజుతో తన కాలేజీ జీవితం అం పోయింది ఈరోజు సినిమా, తర్వాత పద యింట్లో భోజనాలు, అక్కడే పడక—ఎంత సరదాగా అన్నీ ప్లాన్ వేసుకున్నారు తన ఇలా వానలో చిక్కుపడి పోయింది ఒక్క రిక్షాకాని, ఆటోకాని, టాక్సీకాని కనబ దేం? ఎంతో దిగులనిపించింది అపర్ణకి

అంతకు మించి వానకు తడుస్తున్న చీర రివ్వున వీస్తున్న గాలి— మరిం బాధ పెడుతున్నాయి! పళ్ళు బిగించి ఎదురు చూస్తున్నది ఆ చలినుంచి బయటపడే మార్గం కోసం.

అంతలో ఆ యింటి తలుపు తెరుచు కుంది. "లోపలికి రండి" అన్న మాటలు వినబడినాయి గుమ్మంలో నిలబడిన యువ కుడు ప్రక్కకు జరిగి దారి యిచ్చాడు.

**SCIENCE has Solved the PROBLEMS**
**STOP GREY HAIR** శాశ్వతంగా ఆగిపోతుంది. మీరు పిన్న వారైపోయినట్లు మీకు అనిపిస్తుంది. (Feel)
**Unobtainable anywhere else in the world.** సంవత్సరాలుగా జరిపిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తెల్ **BAL KALA TEL New Brilliantine Hair Colour** అద్భుతముగ వెంట్రుకలను శాశ్వతంగా వేళ్లనుంచి నల్లబడేట్లు చేస్తుంది. ఒక బుడ్డి 1కి
**8/ only by M. O Advance** 3 బుడ్లు
**Rs. 12/- by Money order Advance.**
**M/s. UNITED COMMERCIAL COY**
**Beat No. 32, Ambala Cantt. 133001(N.I)**
Correspond in English (AMW/8/78)

74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన
**నారసింహలేహ్యం**
రిజిష్టర్డు ట్రేడ్‌మార్కు
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త పుష్టిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.
**పి. వి. ఏ. అండ్ కో.,**
పెరిదేపి 523273 (ప్రకాశం జిల్లా)
ప్యాకింగు ఉచితము. కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.



ఆంధ్రప్రదేశ్‌లో ఏజన్సీలు ఇవ్వబడుమన్నవి
**VIJAYA : MPM**

# ఓ ప్రేమకథ

'అమ్మయ్య' అనుకుంది అపర్ణ సినిమా సంగతి దేవుడెరుగు, ముందు ఈ తడవటం చలికి వణకటం అయినా తప్పేటుంది! లోపలికి నడిచింది.

"కూర్చోండి... అరె, అక్కడ కిటికీ దగ్గర జల్లు కొడ్తుంది... ఇటు లోపలగా కూర్చోండి. ఇక్కడయితే కాస్త వెచ్చగా ఉంటుంది... ఏమిటలా వణికి పోతున్నారు? ఎంత సేపట్నించి తడుస్తున్నారో పాపం... ఇదిగో ఈ టవల్ తీసుకోండి... కాస్త రిలాక్స్ అవండి, నేను 'టీ' తీసుకు వస్తాను—"

అపర్ణకి హాయిగా అనిపించింది అంత ఆదరంగా అతను మాట్లాడుతుంటే. ఈ యింట్లో ఉన్నది అతనొక్కడే అని తెలుస్తున్నది, "ఈ వానలో ఎక్కడికి వెళ్లి తెస్తారు, అక్కర్లేదండీ!" అంది మర్యాదగా.

"ఎక్కడికీ వెళ్లనండీ!" నవ్వాడతను. "తయారుచేస్తాను నేనే" అంటూ లోపలికి వెళ్ళాడు.

అప్పటికి కాస్త సర్దుకున్న అపర్ణ అతను వెళ్లిన వైపే తొంగి చూసింది. తను కూర్చున్న గది వెనుకనే ఉన్న గది కిచెన్— స్టవ్, కొద్దిగా గిన్నెలు, భోజనాల బల్ల, కుర్చీలు ఉన్నాయక్కడ. అతను స్టవ్ పైన నీళ్ళు పెట్టి టీ చేసే ప్రయత్నంలో ఉన్నాడు. తను కూర్చున్న గది వైపు దృష్టి సారించింది. నాలుగు పేము కుర్చీలు ఒక సోఫా— కమ్— బెడ్, టీపాయ్, ఓ ప్రక్కగా పెద్ద పుస్తకాలరాక్ ఉన్నాయి. ప్రక్కనున్న గదిలో లీలగా ఓ మంచము, బట్టల స్టాండు కనిపిస్తున్నాయి. ఎక్కడా ఆడవాళ్ల సామాన్లు లేవు! బ్రహ్మచారి ఒక్కడూ ఉంటూ ఇంత సామాను ఏర్పరచుకొని, ఇంటిని నీటుగా దిద్దుకోవటం ఆశ్చర్యంగానే ఉంది! పెద్ద ఉద్యోగస్థుడు కదా— బాగా డబ్బుంది కాబోలు... అనుకుంది.

అపర్ణ ఆలోచనల్లో ఉండగానే రెండు కప్పులతో టీ తీసుకొని వచ్చాడతను. కప్పు బల్ల పైన ఉంచి "తీసుకోండి" అన్నాడు.

"థాంక్యూ" అంటూ కప్ అందుకుంది. వేడి టీ గొంతులోనించి దిగుతుంటే ఎంతో హాయిగా అనిపించి, తనవింత మర్యాద చేస్తున్న యువకుని పట్ల ఆత్మీయత అనిపించగా, "మీకు శ్రమ యిచ్చాను!" అంది.

"టీ చేయటమూ శ్రమేనా? ఎంతో రుచిగా వంట కూడా చేయగలనండోయ్ నేను! 'నీ కాబోయే శ్రీమతి ఎవరో కాని లక్కీరా' అని నా ఫ్రెండ్స్ నవ్వుతూ ఉంటారు."

'అంటే ఇతను బ్రహ్మచారేనన్నమాట!' అనుకుంది అపర్ణ. "ఇంత పెద్ద చదువు చదువుకొని, పెద్ద పొజిషన్‌లో ఉంటూ వంటా పెట్టా ఎలా నేర్చుకున్నారండీ?" నవ్వుతూ అడిగింది.

"ఆఁ... ఎంత చదువూ, ఎంత పొజిషనూ లెండి!"

"అదేమిటి అలా అంటారు? ఎం. ఇ. అంటే పెద్ద చదువు కాదా? ఐ. డి. ఎల్. కెమికల్స్‌లో టెక్నికల్ మానేజర్ అంటే పెద్ద పొజిషన్ కాదా?" వాకిట్లోని నేమ్‌బోర్డు గుర్తు తెచ్చుకుంటూ ఆశ్చర్యంగా అంది.

"నన్మించి చదువుకున్న వాళ్ళెందరో ఉన్నారని నా భావం" అపర్ణ పొగడ్తకి మొహమాట పడుతున్నట్లు సంకోచంగా అన్నాడు. "సరే, నా విషయం అలా ఉంచండి. అభ్యంతరం లేకపోతే, మిమ్మల్ని పరిచయం చేసుకుంటే సంతోషిస్తాను!"

"నా పేరు అపర్ణ, బి. ఎ పరీక్షలు రాశాను. సినిమాకి వెళ్తుంటే ఇలా వానలో చిక్కుబడి మీ అతిథి నయినాను" క్లుప్తంగా చెప్పింది.

"బి. ఏ. అయిందంటున్నారు? తర్వాత ఏం చేయాలనుకుంటున్నారు?"

'పెళ్లి చేయాలని మా వాళ్ల ఆలోచన. నా ఉద్దేశమూ అదే' అని చెప్పలేకపోయింది అపర్ణ క్రొత్త వ్యక్తితో. ఏదో ఒకటి చెప్పాలి కదా అని "ఉద్యోగం చేయాలనుకుంటున్నానండీ! అయినా రిజల్ట్సు రావాలి.. ఆ పైన ఉద్యోగం దొరకాలి..." అనేసింది.

"ఎం. ఎ. చదవరన్న మాట!" అన్నాడు.

"లేదండీ! ఉద్యోగమే చేయాలని నా ఆలోచన" అంది. వెంటనే సంబంధం కుదరకపోతే ఎం. ఏ. లో చేర్పించాలని నాన్నగారి అభిప్రాయం. తను మాత్రం ఎం. ఎ చదవనని ఖచ్చితంగా చెప్పేసింది. తన కసలు పై చదువులలో శ్రద్ధ లేదు.

"ఎందుకండీ ఉద్యోగం చేయాలని

అంత పట్టుదల? ఉద్యోగం పురుష లక్షణం కదా —" నవ్వాడు.

ఏం చెప్పటమా అని ఓ నిమిషం ఆలోచించింది అపర్ణ. ఆమెకీ ఈ సంభాషణ సరదాగానే ఉంది. అప్పుడప్పుడు కథలు రాయడం అపర్ణకి హాబీ. జోరున వాన, అపరిచితుని యింట ఆతిథ్యం— ఇదంతా

# ఓ ప్రేమకథ

కథల్లో సన్నివేశం లాగానే ఉంది...ఇక్కడో చిన్న కథ అల్లితే ఏం పోయింది? తను అతను తిరిగి కలుసుకోవచ్చారా ఏమిటి? ఇదంతా తిరిగి ఫ్రెండ్స్‌కి చెప్తున్నప్పుడు ఓ మంచి జోకు చెప్పినట్లవుతుంది... కలిసి నవ్వుకోవచ్చు ..

"నేను ఉద్యోగం చేయటం సరదా కోసం అనుకుంటే మీరు పొరబడుతున్నారు! మా నాన్నగారు రిటైరైనారు. నాకు ఇద్దరు తమ్ముళ్ళు, ఇద్దరు చెల్లెళ్ళు ఉన్నారు. వాళ్ళను పెద్ద చేయవలసిన బాధ్యత నాపైన ఉంది. అందుకనే నా ఉద్యోగంపైన ఆశలు పెట్టుకున్నాం అంతా..." బరువుగా ఉంది అపర్ణ స్వరం.

అతని ముఖంలో సానుభూతి, మెప్పుకోలు రెండూ కనిపిస్తున్నాయి.

ఓ నిమిషం ఆగిలంది అపర్ణ, "మీకేం— మంచి చదువు, పెద్ద ఉద్యోగం! నావంటి వారి పరిస్థితులకీ, మీకూ ఎంతో దూరం!"

"అలాగనకండి మీ పరిస్థితులను నేను పూర్తిగా అవగాహన చేసుకోగలను. ఎందుకంటే—" ఏదో అనబోయి చటుక్కున ఆగాడు. "మీ స్వార్థం చూసుకోకుండా బాధ్యతలు నిర్వహించటానికి తాపత్రయ పడుతున్నారంటే మీ ఉన్నత సంస్కారం తెలుస్తోంది..."

అతని మాటలకు మొహమాట పడిపోయింది. 'ఇంత నిర్మలంగా మాట్లాడుతున్న అతనితో కథలు అల్లి చెప్పటం తప్పేమో ననిపించింది లీలగా. అయినా ఇప్పుడు వెనక్కి తగ్గే మార్గం లేదు. అందుకని నవ్వి, "ప్రభాకర్‌గారూ, మీ స్వంత వూరు ఇదేనా?" అంటూ సంభాషణను అతని వైపుకి త్రిప్పింది.

"మాది తెనాలి. మా నాన్న లక్ష్మీనారాయణగారు. స్కూలు మాష్టరుగా చేసి రిటైరయినారు."

"నాజరు పేటలోని లక్ష్మీనారాయణ గారా?" ఆశ్చర్యంగా అడిగింది.

"అవును. మీకెలా తెలుసు?" మరింత ఆశ్చర్యంగా అడిగాడు.

"మా నాన్నగారు చిన్నతనంలో మీ నాన్నగారివద్ద చదువుకున్నారట. మా అమ్మ, నాన్నగార్ల పెళ్లి కుదిర్చింది కూడా ఆయనేనట. ఏనాటి సంగతులో వసుకోండి ఇవన్నీ! ఈ మధ్యన మా ఫాదర్ తెనాలి వెళ్తే 'మా అబ్బాయి హైదరాబాదులోనే ఉన్నాడ'ని చెప్పి మీ అడ్రస్ ఇచ్చారట మీ నాన్నగారు. వచ్చి కలుసుకోవాలని అను


జీర్ణ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధుల్ని, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడి వద్ద, తెనాలి.

బ్రాంచి: 28, వార్ బోగ్ రోడ్, మద్రాసు-17.



ఇంకా పొడుగు ఎదగండి

2"—8"



నూతన శాస్త్ర పద్ధతులలో వ్యాయామములతో నిక్కాన పొడుగు కండి. ఆరోగ్యవంతులు అవండి. స్త్రీ, పురుషులకు విల్లు రకు అనువైనది. దీని వంటి కోర్సు, లేక పుస్తకం మరొకటి వింతమాత్రం లేదు. వివరములు హిందీలోగాని, తెలుగులోగాని ఉచితం

TOTAL HEALTH (P.M.)
KINGSWAY DELHI 110009.





శుభ వార్త

నాడీప్రవీణ, దీర్ఘరోగ నిపుణులు

డా. టిన్. ఎస్. రావు, M.B.H., R.M.P.

గారిని సంప్రదించండి :

రావూస్ ప్రోడక్ట్సు & క్లినిక్,

చింతలబస్తీ, 6-2-961, ఖైరతాబాదు, హైదరాబాదు-500004 (ప్రీమియర్ కేఫ్ సందులో)

శరీర బలహీనత, పూర్తిగా పెరుగుటగాని, చిన్నప్పటినుండి సన్నగానుండి ఏమందువలన లావు కాకపోవుట. అంగములు వుండవలసిన సైజులో వుండక పోవుట, నరములబలహీనత, మానసిక వ్యాధులు, ఫిట్సు, భయం, గుండె దడ, రక్తప్రసరణ ఎక్కువగావడం లేక తక్కువగావడం, సర్వవిధములగు దగ్గులు, ఉబ్బసం, పొట్ట కడుపు విపరీతంగా పెరగడం, జలోదరం, కడుపునొప్పి, గ్యాస్ట్రిక్ ట్రబుల్స్, లివర్ జబ్బులు, కడుపులో గాలి చేరుట, స్త్రీల ముట్టు కుట్టునొప్పి, కుసుమవ్యాధి [ఏ రంగైనాసరే] మూత్ర వ్యాధులు, మూలశంక మొలవ్యాధులు, స్త్రీలకుగాని, పురుషులకుగాని ఒకరిపై ఒకరికి విముఖత, పిల్లలు లేకపోవుట, నీరునొప్పి, నడుమునొప్పి, కీళ్ల వ్యాధులు, వాపు, నీరుచేరుట, చర్మవ్యాధులు, పుండ్లు, ఎక్కడైనా చర్మము, దురదలు ఎక్కువగుట, బోదవాపు, జ్వరం, పక్షవాతం, మొదలైన వ్యాధులు దీర్ఘ వ్యాధులుగా పరిణమించినపుడు మాత్రమే వీరు చికిత్సచేయుదురు. తరుణ వ్యాధులు వీరు తీసుకోరు.

సంప్రదించు కాలము : ఉ. 7 గం. నుండి సా. 5 గం. వరకు.
పరీక్ష ఫీజు రు. 12/—. చికిత్సకు అదనం.

క్యాంపులు ప్రతినెల 5వ తేదీ : కర్నూలు : న్యూ ఉడిపి హోటల్, పెద్ద మార్కెట్ వద్ద— 6వ తేదీ : గుంటకల్ : శ్రీలాడ్జి: 7వ తేదీ కడప : ద్వారక లాడ్జి,— 8వ తేదీ : తిరుపతి : భీమాస్ అనెక్స్ లాడ్జి— 9, 10 తేదీలు : మద్రాసు : కోమలవిలాస్, 5, ఫ్రాన్సిస్ జోసఫ్ స్ట్రీట్, (జి.టి.)— 11వ తేదీ : నెల్లూరు : రాఘవ విహార్— 12 తేదీ గుంటూరు : ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్— 13, 14 తేదీలు : వైజాగ్ . బృందావన్ లాడ్జి, డాబాగార్డెన్స్ — 15, 16 తేదీలు . రాజమండ్రి శాంతి నివాస్ లాడ్జి — 17వ తేదీ, కాకినాడ : శాంతినివాస్ లాడ్జి, గవర్నమెంటు హాస్పిటల్ ఎదుట— 18, 19 తేదీలు : విజయవాడ : మోడరన్ కేఫ్, గాంధీనగర్ — 20వ తేదీ : వరంగల్ : నటరాజ్ హోటల్— 21వ తేదీ నుండి హెడ్డాఫీస్.

SWASTIK

కుంటున్నారు కానీ, ఏదీ... ఆఫీసు పనులతో తెమలటం లేదు!''

విస్మయంగా వింటున్న అతనికి ఓ సందేహం కలిగింది. "మీ ఫాదర్ రిటైరయినారన్నారు, ఆఫీసు పనులేమిటి?''

"అదే, పెన్షను'' సరుకుంటూ అంది. "రిటైరయినా పెన్షన్ కోసం ఆఫీసుల చుట్టూ తిరగాలి కదండీ!''

"మీ నాన్నగారి పేరు, అడ్రస్ నాకు ఇస్తారా? పెద్దవారు నన్ను వెతుక్కుంటూ

# ఓ ప్రేమకథ

రావటం దేనికి, నేనే వచ్చి కలసుకుంటాను అసలు మా నాన్న నాకు చాలా అడ్రస్‌లు ఇచ్చారు. 'వీళ్ళంతా నా శిష్యులు, వెళ్ళి కలుసుకోరా' అంటూ! నన్ను వాళ్ళను గుర్తుంచుకున్నంతగా వాళ్ళకు నేను గుర్తున్నానో, లేదో అనే సంకోచంతో నేను ఎవరి యిళ్ళకి వెళ్ళలేదు.''

"అలాగే, అడ్రస్ ఇస్తాను'' అంటూ లేచి నిలబడింది అపర్ణ అడ్రస్ ఇవ్వకుండానే "వర్షం తగ్గితే బాగుండును, వెళ్తాను'' అంటూ తలుపు తీసింది. రివ్వున కొట్టింది జల్లు. కాస్త వెనక్కు తగ్గింది.

"భలేవారే, వాన తగ్గలేదండీ, ఎలా వెళ్తారు?'' అడ్డు చెప్పాడతను.

టైము చూసుకుంది అపర్ణ. ఎనిమిది అయింది. వాన ఎప్పటికి తగ్గేటట్టు? తను ఎప్పటికి బయట పడేటట్టు? అయోమయంగా అనిపించింది.

"అలా దిగులుగా చూడకండి! వర్షం తగ్గగానే మిమ్మల్ని క్షేమంగా నేను దింపి వస్తాను... మీకు ఇది భోజనం టైము కాబోలు. వంట అయితే వచ్చుకాని, ఇక్కడ కావలసిన సామాన్లు లేవు. కాస్త టిఫిన్ తెస్తాను'' అంటూ లోపలికి వెళ్ళాడు అపర్ణ వారిస్తున్నా వినకుండా పది నిమిషాల్లో వెన్న రాసిన బ్రెడ్ స్లయిసెస్, బిస్కట్స్, పాలు తీసుకొని వచ్చాడు.

"అపర్ణగారూ, మన పెద్దలు బాగా దగ్గర వాళ్ళని తెలిసింది కనక మీరూ నన్ను దగ్గర వాడుగా భావించాలి! ఇది అపరిచితుని ఇల్లు అనుకోకండి. మొహమాట పడకుండా ఈ అల్పాహారం తీసుకోవాలి.''

"ఈ ఆహారం 'అల్పం' కాదండోయ్, చాలానే ఉంది!'' నవ్వుతూ అంది.

అతనూ నవ్వేశాడు.

టిఫిన్ ముగిశాక అపర్ణ ఖాళీ ప్లేట్లు, గ్లాసులు తియబోతుంటే అతను వారించాడు.

"మీరు గెస్ట్... పనులు చెయ్యటం ఏమిటి?''

"మీరే చెప్పారుగా ఇది అపరిచితుల ఇల్లు కాదని!'' అని కిచెన్‌లోకి తీసుకువెళ్ళి, కడిగి, సర్దేసింది.

వాన జోరున కురుస్తూనే ఉంది. అంతకు ముందురోజు పరీక్షల కోసం నిద్ర సరిగా లేకుండా చదివిందేమో, అపర్ణకి అప్పుడే మత్తుగా ఉంది. ఆవులిస్తుంటే గమనించాడు అతను.

"నిద్రగా ఉంటే, ఆ గదిలో పడుకోండి. బెడ్ ఉంది'' అన్నాడు.

"అబ్బె, నిద్రేంలేదండీ!'' అన్నా, కళ్ళు మూసుకుపోతున్నాయి ఆమెకి.

ఆమె స్థితిని గమనించిన అతను మరేమీ అనకుండా న్యూస్‌పేపరు చేతికి తీసు

డా॥ సి.వి.కె. రావ్, B.A సెక్స్ స్పెషలిస్ట్,



వైద్య విద్వాన్ — వైద్యాచార్య
[illegible] నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము మొ॥ రోగములకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

రావూస్ క్లినిక్,
బి.బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700


ఫ్రెంచి భాష

పోస్టుద్వారా [illegible]. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు, [illegible] ఇంగ్లీషు ద్వారా నేర్పబడును. వివరములకు అడ్మిషన్ ఫారమునకు స్వంత అడ్రసు వ్రాసిన స్టాంపు కవరు పంపవలెను.

Principal,
IMPERIAL INSTITUTES(A.P.W.)
Doriwalan, DELHI-110005.

పేలు మీ ఆనందాన్ని భగ్నం చెయ్యనీకండి!







పిల్లలు పాఠశాలలనుండి పేను [illegible] అవి [illegible] చాలా వేగంగా ప్రవేశిస్తాయి [illegible]. అందుకే పేల నివారక సుగంధ తైలము 'లైసిల్' [illegible] పేను. [illegible] కూడా పోగొడుతుంది.

లైసిల్®

సుగంధ 'లైసిల్' పేల వినాశిని




[illegible] కెమో ఇండస్ట్రీస్, [illegible]—18

కున్నాడు. రెండు నిమిషాల్లో, కుర్చీలోనే తల ఓ ప్రక్కకి వాల్చి నిద్రలోకి జారింది.

అతని చేతిలోని పేపరూ క్రిందికి జారింది. రెప్ప వాల్చకుండా ఆమెనే చూడ సాగాడు.

'ఎంత నిర్మలంగా ఉన్నది ఆ ముఖం! ఎంత హాయిగా నిద్రపోతున్నదో, అమాయకంగా, పసిపాపలా... ఆమెకు ఎన్ని బాధ్యతలో పాపం! నాకూ అంతే అపర్ణా, ఎన్నో బాధ్యతలు... అందుకే మనిద్దరం కలవలేం ...ఛ, ఏమిటిది? అప్పుడే ఇంత దూరం ఆలోచిస్తున్నాను...' గిల్టీగా ఫీలయి తిరిగి పేపరు చేతిలోకి తీసుకొని చదవటానికి ప్రయత్నించ సాగాడు.

మరో అరగంటకు వర్షం తగ్గింది. ఆమెకు నిద్రాభంగం కలిగించటం ఇష్టం లేకపోయినా, లేపటం తప్పనిసరి అనుకుంటూ దగ్గరగా వెళ్ళి మృదువుగా పిలిచాడు "అపర్ణా!"

ఆమె గాఢ నిద్రలో ఉన్నది.

మళ్ళీ పిలిచాడు, "ఏమండీ, అపర్ణా, లేవరూ?"

ఈసారి కాస్త కదిలింది. మత్తుగా కళ్ళు విప్పింది. నిద్రాభారంతో బరువుగా ఉన్న కళ్ళు ఓ క్షణం పాటు పరిసరాలను, అతన్ని గుర్తించలేదు. తిరిగి కళ్ళు మూసేసుకుంది. ఐదునిమిషాలకే మళ్ళీ అతను లేపటంతో మెలకువ తెచ్చుకొని టైము చూసుకుంది. తొమ్మిదిన్నర! చటుక్కున లేచి నిల్చుంది.

"వాన తగ్గింది. మీరు ఎక్కడికి వెళ్ళాలో చెప్తే వచ్చి దిగబెడ్తాను."

"చిక్కడపల్లిలో గుడిదగ్గర పద్మ అనే స్నేహితురాలి యింట్లో ఈ రాత్రి కబుర్లతో సరదాగా గడపాలనుకున్నాం. అక్కడికే వెళ్తాను!"

"ఆ బెడ్‌రూమ్ అవతల బాత్‌రూమ్ ఉంది. మీరు ముఖం కడుక్కోండి. నేను ఇంతలో ఆటో పిలుస్తాను" అంటూ తలుపు తీసుకొని బయటకు వెళ్ళాడు.

బాత్‌రూమ్‌లో ముఖం కడుక్కొనేసరికి మత్తు వదిలి ఫ్రెష్‌గా అనిపించింది అపర్ణకి. అక్కడ ఉన్న పెద్ద అద్దం ముందర ఉన్న హెయిర్‌క్రీమ్స్, ఆఫ్టర్‌షేవ్ లోషన్స్, ఫేస్‌పౌడర్స్ మొదలైనవి చూస్తూ "అమ్మాయిలనుమించి షోకులు చేసుకుంటు న్నారు ఈ రోజుల్లో మగవాళ్ళు" అనుకొని నవ్వుకుంది.

అంతలోనే ఆటో వచ్చింది. ఆమె ఎక్కి కూర్చుంది. ఇంటికి తాళం వేసి అతనూ ఎక్కాడు.

"మీకు శ్రమ...నేను ఒక్కదాన్ని వెళ్ళగలను లెండి!"

"ఇటీజ్ ఎ ప్లెజర్... ఇంత రాత్రివేళ ఒక్కరూ వెళ్ళటం మంచిది కాదేమో! అయినా ఇంట్లో కూర్చుని నేను చేసే పని ఏం లేదు ఇప్పుడు."

రోడ్లన్నీ తడిగా ఉండి లైట్ల కాంతిలో మెరుస్తున్నాయి. చల్లని గాలి ఇందాకటివలె చలి కలిగించటం లేదు; హాయిగా ఉంది. అదొక రకమైన మట్టి వాసన నింపుకున్న వాతావరణం ఆహ్లాదకరంగా ఉంది. ఆటో రివ్వునపోయి అపర్ణ చెప్పిన ఇంటి ముందు ఆగింది.

"థాంక్యూ అండ్ గుడ్ నైట్" అంది అపర్ణ ఆటో దిగి.

"అన్నట్టు మీ అడ్రస్ ఇవ్వారు కాదు!" అన్నాడతను.

"నాన్నగారికి మీ యిల్లు చెబుతాను లెండి, మీకెందుకు శ్రమ! ఆయనే వస్తారు ఫర్వాలేదు."

"అబ్బే, శ్రమేం లేదు... అదీ కాక ఆ యింట్లో నేను ఉంటానో, ఉండనో... ఇల్లు మారుతానేమో..." తడబాటుగా అన్నాడు.

అడ్రస్ ఇవ్వటం తప్పనిసరి అయింది అపర్ణకి. "హిమాయత్ నగర్‌లో ఉర్దూ హాల్ ఎదురుగా ఉన్న యిల్లు" అంది.

"నేను వెళ్తాను మరి. సో లాంగ్!" అతను వెనుదిరిగాడు.

గేటు తీసుకొని లోపలికి వెళ్ళింది అపర్ణ. పద్మ, మిగిలిన ఫ్రెండ్స్ పడుకొని కబుర్లు చెప్పుకుంటున్నారు.

"సినిమాకి బయల్దేరేసరికి, దోవలో వానకి చిక్కుపడి పోయాన్రా! ఇప్పటికి రాగలిగాను" అంటూ కూర్చుంది అపర్ణ.

"పద్మ కూడా రాలేదు సినిమాకి అనుకోకుండా ఆవిడకి 'అర్జెంట్ పని' తగిలింది. నేను, వనజ మాత్రమే సినిమా చూసి వస్తున్నాం" అంది శోభ, 'అర్జెంట్ పని' అన్న పదాలను వత్తి పలుకుతూ.

ఏమిటో ఆ పని?" కుతూహలంగా అడిగింది

"అది తర్వాత చెబుతాను కానీ. ముందు భోజనానికి పద! మేము ఇప్పుడే తిన్నాం" అంది పద్మ


'భోజనం చేయలేనే ఇప్పుడు అతను హెవీగా టిఫిన్ పెట్టేశాడు.'


"ఎవరా 'అతను?' ఏమా కథ?" అడిగింది శోభ

అపర్ణ జరిగిందంతా చెప్పింది.

"మొత్తానికి 'అతన్ని' నీవు అనుకున్నట్లే కలుసుకున్నావన్న మాట!" నవ్వింది వనజ

"అదేమిటి?" తెల్లబోతూ అడిగింది అపర్ణ.










# ఓ ప్రేమకథ

"అదేనే, నీకు పెళ్ళి చూపులు అంటే ఇష్టం లేదని, కాజువల్‌గా కలుసుకోవాలనీ అంటూ ఉంటావు కదా! అందుకని వరుడిని నీవు కోరుకున్న విధంగానే కలుసుకున్నావు— అంటున్నాను!"

అందరూ నవ్వేశారు. మూతి ముడుచుకుంది అపర్ణ. "అతనేం 'వరుడు' కాదు! ముఖ్యంగా పెద్ద చదువు, పెద్ద ఉద్యోగం ఉన్న వ్యక్తిని నేను పెళ్ళి చేసుకోను. అది మీకూ తెలుసు కదా?"

ఎవరూ మాట్లాడలేదు ఈ మారు. అపర్ణ తండ్రి, అన్నలు, బావగారు హోదా గల పెద్ద ఉద్యోగాలలో ఉన్నారు. వాళ్ళంతా ఎప్పుడూ ఆఫీసు పనులలో నిమగ్నమయి ఉంటారని, భార్యా పిల్లలతో తగినంత ప్రేమ గడపరని అపర్ణ భావన. అందువలన తను సామాన్యమైన ఉద్యోగంలో ఉన్న వ్యక్తినే పెళ్ళి చేసుకోవాలనీ, తన స్థానం తర్వాతనే అతని జీవితంలో ఉద్యోగానికి స్థానం ఉండాలనీ, భోగ భాగ్యాలకు— సుఖ సంతోషాలకు సంబంధం లేదనీ అంటుంది. ఇవన్నీ తెలిసిన మిత్రురాళ్ళు కాస్సేపు ఏమీ మాట్లాడలేదు. తర్వాత శోభ అంది, "అయితే అపర్ణా, అన్ని విషయాలూ నచ్చినా, డబ్బు, హోదా కలవాడనే పాయింటుమీద సంబంధాన్ని తిరస్కరిస్తావా నిజంగానే?"

"అవును!" ఖచ్చితంగా చెప్పింది అపర్ణ "అతనుసామాన్య ఉద్యోగి అయితే నేనూ ఈ పాటికి అతనితో పెళ్ళి గురించి కలలు కనేదాన్నేమో... నా ఆలోచనా రీతిలో తప్పు ఉన్నదని మీరన్నానరే, ఈ విషయంలో మాత్రం సర్దుకోలేనే!... ఇంతకీ సాయంత్రం పద్మకి తగిలిన అర్జెంట్ పని ఏమిటి ?"

అంతా ముసిముసిగా నవ్వారు. "పెళ్ళి చూపులు!" అంది వనజ.

"నిజంగానా !? మాకెవ్వరికీ ముందుగా చెప్పలేదేం పద్మా ? అయ్యన్నమాసి అప్రూవ్ చేయకుండానే చేసేసుకుందామనుకున్నావా ?" అంది అపర్ణ

"నాకూ ముందుగా తెలియదు. పరీక్ష రాసి ఇంటికి వచ్చాక చెప్పింది అమ్మ. సాయంత్రం ఆరుగంటలకు వచ్చి రెండు, మూడు గంటలు ఇక్కడే గడిపారు."

"సరే, వివరాలు చెప్పు !"

"అతని పేరు ప్రభాకర్. ఎం. ఇ. పాసయినారు. ఐ. డి. ఎల్. కెమికల్స్ ఫ్యాక్టరీలో టెక్నికల్ మానేజర్."

ఉలిక్కిపడింది అపర్ణ. "నీవు చెప్పిన టైములో నేను సరిగ్గా అతని యింట్లో, అతనితో మాట్లాడుతూ ఉన్నాను !"

"అదెట్లా సాధ్యం!?"

అందరికీ గందరగోళంగా అనిపించింది.

"ఇదేదో మిస్టరీ !" అంది శోభ.

మర్నాడు మధ్యాహ్నం, చిన్నాటి మాస్టరుగారి అబ్బాయిని కలుసుకోవటానికి తండ్రిని బయల్దేర దీసింది అపర్ణ, ఇంటి గుర్తులు చెప్పి. కాస్సేపట్లోనే వెనక్కి వచ్చేశారు ఆయన. "ఆ యిల్లు అతనిది కాదమ్మా, అమ్మాయ్! అతని ఫ్రెండ్ ప్రభాకర్ అనే మరొక కుర్రవాడిదిట. ఆ ప్రభాకర్, మాస్టరుగారి అబ్బాయి రూము గుర్తు చెప్తే అక్కడికీ వెళ్ళి వచ్చాను. అతను రూములో లేకపోవటంతో కలుసుకోలేక పోయాను. నిన్నసాయంత్రం ప్రభాకర్ యింటికి అతను వస్తే, ఏదో పని మీద ప్రభాకర్ బయటకు వెళ్ళవలసి వచ్చి, తను వచ్చేదాకా ఉండమని చెప్పి వెళ్ళాడుట. నువ్వు ఆ టైంలో అతన్ని కలుసుకొని అదే అతని ఇల్లనుకున్నావు !" అన్నారు.

"అయితే అతను 'ప్రభాకర్' కాదన్న మాట ! సరే, మిస్టరీ విడి వడింది. కాని అతను— ఈ ఇల్లు నాది కాదు; నేను ప్రభాకర్‌ని కాను; ఎం. ఇ. ని కానే కాను; టెక్నికల్ మానేజర్‌ని అసలేకాను" అని చెప్పలేదేం ?? ఆలోచనలో పడింది అపర్ణ.

నెలకు రు. 1000 సంపాదించండి
ఫొటోగ్రఫీ టీచర్ రు. 5, ఎలెక్ట్రిక్ గైడు రు. 10, వివాహ జీవితం 100 బొమ్మలతో రు.6, ట్రాన్సిస్టరు రేడియోగైడు రు. 5, టైలరింగు మరియు కట్టింగు రు. 6, మెడికల్ సెక్సుగైడు88బొమ్మలతో రు.8, డ్రాయింగ్ & పెయింటింగు రు. 8, 300 కుటీర పరిశ్రమ గైడు రు. 12 350 ఎంబ్రాయిడరీ డిజైన్సు రు. 8, ఒక్కొక్కటి పోస్టేజి రు. 1—50.
GUPTA BOOK CENTRE
Aligarh-25.

**WHEN NATURE FAILS**

New Super Height (For Super Heightness) మరింతఎత్తు, పొడుగు కాగలరు 2 మెంది 8 అం. వరకు పూర్తి

పొట్టిగా పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX టానిక్ వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popular people. I Phail (20 T A. B. S.) Rs. 7.50 advance By M.O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.

M/S. VICTORIA COMMERCIAL COY,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)
Correspond in English (AMW/8/78)

## స్వయం ఉపాధి


ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్యములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :

**KALAIMATHI NILAYAM**
**Nanjai Thalaiyur - 639204**
**TAMILNADU**

## ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక

డక్కన్ క్రానికల్ సంస్థలోని కార్మికుల సమ్మె కారణంగా ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక 20-7-78 సంచిక నుండి వెలువరించలేక పోయినందుకు విచారిస్తున్నాము. ఈ తాత్కాలిక అసౌకర్యానికి మన్నించవలసినదిగా కోరుచున్నాము.

— సంపాదకుడు.







ఎ.జిస్

## రింగ్ సోలిన్

తామరం, చిడుము మరియు ఎగ్జిమా మున్నగు చర్మ వ్యాధులకు శ్రేష్టమైనది

**SAGSONS CHEMICAL CO.**
MADRAS-81

స్టాకిస్టు: మెస్సర్స్: రియల్ కెమిస్ట్, విజయవాడ-1

## ఓ ప్రేమకథ

సరిగ్గా అప్పుడే అక్కడికి వచ్చాడు అతను. ఆ పెద్ద యింటినీ, ఆ యింటిలోని భోగభాగ్యాలనీ చూసిన అతని ముఖంలో విస్మయం కనిపించింది క్షణకాలం అంతలోనే సర్దుకొని "నమస్తే!" అని గ్రీట్ చేశాడు అపర్ణని. 'నిన్న నాకెందుకు అబద్ధాలు చెప్పావు?' అన్నట్లున్నాయి ఆతని చూపులు.

ప్రతి నమస్కారం చేస్తున్న అపర్ణ 'నిన్న నాకెందుకు నీగురించి నిజం చెప్పలేదు ?' అన్నట్లు చూసింది.

ఓ నిమిషం అలా ఒకరినొకరు చూస్తూ నిల్చున్నారు. 'ఇద్దరం చేసిందీ ఒకటే'నని ఇద్దరికీ ఒకేసారి స్ఫురించగా, ఫకాలున నవ్వేశారు ఒకేసారి !

అపర్ణ తండ్రికి ఏమీ అర్థం కాలేదు.

నవ్వు ఆపుకుంటూ, అపర్ణ అంది "మీ మాస్టారు లక్ష్మీనారాయణగారి అబ్బాయి ఈయనే, నాన్నా!"

అతను కాస్త ముందుకి వచ్చి వినయంగా పరిచయం చేసుకున్నాడు. "నాపేరు మధు. సెక్రటేరియట్‌లో క్లర్కుగా పనిచేస్తున్నాను."

ఆ మాటలు వింటూనే అపర్ణ కళ్ళు ఏదో కాంతితో తళుక్కుమన్నాయి. ఆ వెలుగుకి కారణం తెలియకపోయినా, అర్థంగ్రహించిన మధు కళ్ళు జవాబుగా మెరిశాయి.

## హైదరాబాద్ నోట్ బుక్

(10 వ పేజీ తరువాయి)

తమ పంచమ వార్షికోత్సవం సందర్భముగాను జూలై 11వ తేదీన చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో సన్మానించి, తమనుతామే సన్మానించుకొన్నారు. రాష్ట్ర కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎం. గోపాలరావు ముఖ్యాతిథిగా వున్నారు. ప్రముఖ చలనచిత్ర నటి శ్రీమతి జమునా రమణారావు శ్రీ రొద్దం హనుమంతరావును శాలువతో సన్మానిస్తూ, సి. యస్. ఆర్. ఆంజనేయులుతోను, శ్రీ రొద్దంవారితోను తమకు గల పరిచయాన్ని వివరించారు. శ్రీ ఎం.గోపాలరావు మాట్లాడుతూ లండన్‌లో షేక్స్పియర్ నాటకాలకు ప్రేక్షకులు రెండింతల టిక్కెట్టు కొని ఎగబడి చూస్తారని, మన నాటకాలకూ అలాంటి దశరావాలని అన్నారు. శ్రీరావూరి వెంకటసత్యనారాయణరావు ప్రసంగిస్తూ, రొద్దంవారి తండ్రి తాతలు మహానాటక కర్తలూ నటులూనని, వారి జీవితమే నాటకమని అన్నారు. శ్రీ తాకూరి వెంకటసత్యనారాయణను తబలా విద్వాంసుడు